# RAF SECTOR

## NEWS CLIP

28/03/19

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Eenadu (Kodak,AP)**

**ప్ర :** ప్రశాంత ఎన్నికల నిర్వహణకు తీసుకునే చర్యలు?

**జ :** మైదుకూరు నియోజకవర్గానికి పట్టణ సీఐ, బద్వేలు నియోజకవర్గానికి బద్వేలు గ్రామీణ ఇన్‌స్పెక్టర్లు నోడల్ అధికారులు ఉంటారు. రెండు నియోజకవర్గాలను సమన్వయం చేసుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో సీఆర్పీఎఫ్ బలగాలతో కవాతు నిర్వహిస్తున్నాం.

**ప్ర :** ఓటర్లకు మీరిచ్చే భరోసా?

**జ :** ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నాం. ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైనా, ఎవరైనా సమస్యలు సృష్టించినా అధిగమించేలా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

Eenadu (Kodak,AP)

# ఘర్షణల జోలికెళ్తే కఠిన చర్యలు

**దువ్వూరు, న్యూస్‌టుడే** : ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మైదుకూరు గ్రామీణ సీఐ కంబగిరి రాముడు హెచ్చరించారు. మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో బుధవారం సీఆర్పీఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. ఎస్సై కుళ్లాయప్ప పాల్గొన్నారు.



సిబ్బందితో కవాతు నిర్వహిస్తున్న గ్రామీణ సీఐ కంబగిరి రాముడు

**ఖాజీపేట** : ప్రజలు శాంతియుతంగా జీవించాలని, ఘర్షణల జోలికెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై ఎస్.కె. రోషన్ హితవు పలికారు. బుధవారం రంగాపురం, అప్పనపల్లె, బోసిరెడ్డిపల్లె, మల్లాయపల్లె గ్రామాల్లో స్థానికులతో సమావేశం నిర్వహించి కౌన్సెలింగ్ ఇచ్చారు.



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై ఎస్.కె.రోషన్

**Carts (Kadapa,AP)**

# వేముల మండలంలో సీఆర్‌పీఎఫ్ బలగాల కవాతు

**పులివెందుల, మార్చి 27, ప్రభాతవార్త :**

ఏప్రిల్ 11వ తేదిన సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వేముల మండలం నందు ఆయా ఎస్ఐలు, రూరల్ సీఐల ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల మండలంలోని భూమయ్యగారిపల్లె, వేల్పుల గ్రామాల్లో డీఎస్పీ నాగరాజు సూచన మేరకు సీఆర్‌పీఎఫ్ బలగాలు గ్రామాల యందు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్ఐలు మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎవ్వరు కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా ప్రజలకు అవగాహన కలిగేలా మార్చ్‌ఫాస్ట్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, రూరల్ సీఐ రామకృష్ణుడు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు



ప్రజలతో మాట్లాడుతున్న రూరల్ సీఐ, ఎస్ఐలు

Andhra Jyoti (Kadapa,AP)

# గొడవలు సృష్టిస్తే... చర్యలు తప్పవు



ఉప్పరపల్లె ప్రజలతో మాట్లాడుతున్న ఎస్సై రవికుమార్

చెన్నూరు, మార్చి 27: ఎన్నికలు జరుగుతున్న తరుణంలో గ్రామాల్లో ఎవరూ గొడవలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఎస్సై రవికుమార్ హెచ్చరించారు. మండలంలోని ఉప్పరపల్లెలో బుధవారం ఉదయం సీఆర్‌పీఎఫ్ బలగాలతో నాకాబందీ నిర్వహించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు అందరూ సహకరించాలన్నారు. ఎవరైనా గొడవలకు, బెదిరింపులకు పాల్పడితే కేసులు నమోదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్‌ను ఎవరూ ఉల్లంఘించరాదన్నారు. చిన్నపాటి సమస్యలున్నా దగ్గరలోని పోలీసుస్టేషన్‌కు తెలపాలన్నారు. అనంతరం గ్రామంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.

Varta (Kadapa,AP)

# ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

**వేంపల్లె, మార్చి 26, ప్రభాతవార్త :**

ఏప్రిల్ 11 న జరగనున్న ఎన్నికల్లో ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని సీఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అలవలపాడు, ముతుకూరు, రామిరెడ్డిపల్లె, వేంపల్లిలో వారు డీఎస్పీ నాగరాజు సూచన మేరకు సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఫ్యాక్షన్ గ్రామస్తులతో ఆయన తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, సీఆర్ఎఫ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



వేంపల్లెలో కవాతు చేస్తున్న పోలీసులు

**Andhra Jyoti (Kadapa,AP)**

# ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

వేంపల్లె, మార్చి 26 : ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని సీఆర్పీఎఫ్ డీఎస్పీ ప్రశాంత్ కుమార్, వేంపల్లె సీఐ వెంకటేశ్వర్లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వేంపల్లె మండలంలో ఫ్యాక్షన్ గ్రామాలైన అలవలపాడు, ముతుకూరు, రామిరెడ్డిపల్లె గ్రామాల్లో మంగళవారం పోలీసు కవాతు నిర్వహించారు.

వీధుల్లో కవాతు చే శారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రజలకు తెలిపారు. ఎవరైన అక్రమాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. రాత్రి వేంపల్లె పట్టణంలో పోలీసు కవాతు నిర్వహించారు. ప్రజలంతా స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఐ చలపతి, ట్రైనీ ఎస్ఐ శ్రీకాంత్, పోలీసు సిబ్బంది, సీఆర్పీఎఫ్ బలగాలు ఈ కవాతులో పాల్గొన్నాయి.



ఫ్యాక్షన్ గ్రామాల్లో పోలీసు కవాతు

Varta (Kadapa,AP)

# వేముల మండలంలో సీఆర్‌పీఎఫ్ బలగాల కవాతు

పులివెందుల, మార్చి 27, ప్రభాతవార్త :

ఏప్రిల్ 11వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వేముల మండలం నందు ఆయా ఎస్ఐలు, రూరల్ సీఐల ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల మండలంలోని భూమయ్యగారిపల్లె, వేల్పుల గ్రామాల్లో డీఎస్పీ నాగరాజు సూచన మేరకు సీఆర్‌పీఎఫ్ బలగాలు గ్రామాల యందు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్ఐలు మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎవ్వరు కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా ప్రజలకు అవగాహన కలిగేలా మార్చ్‌ఫాస్ట్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, రూరల్ సీఐ రామకృష్ణుడు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు

# గంగనపల్లె నాకా బంది



గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

పెండ్లిమర్రి, మార్చి 27ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ మాసుంబాషా సూచన మేరకు సిఐ నాయకుల నారాయణ ఆధ ్వర్యంలో పెండ్లిమర్రి ఎస్ఐ భక్తవత ్సలం, సిబ్బంది సిఆర్‌పిఎఫ్ గ్రామాల్లో నాకా బందీ నిర్వహించారు. వాముల దొడ ్లల్లో, ఇండ్లల్లో, పంట పొలాల్లో ముమ్మరంగా సోదాలు నిర్వహించారు. అలాగే తిప్పిరెడ్డిపల్లె, రంపతాడు, మొయిళ్లకాలువ, నందిమండలం, ఉలవలపల్లె, కొండూరు, చౌటపల్లె, తుమ ్మలూరు గ్రామాల్లో సిఆర్పీ పోలీసు కవాత్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంతంగా పోలింగ్ జరగాలన్నారు. గొడవలు చేసుకొని జైలుపాలు కావద్దన్నారు. ఏమైనా గ్రామాల్లో సమస్యలుంటే పోలీసుల దృష్టికి తేవాలని ఆయన పలు సూచనలు ఇచ్చారు.

## Photos of Deployment/ Fam-Ex Of RAF






सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।